ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పెద్దపల్లి
జిల్లా వార్తలు

5★

సోమవారం 12 మే 2025

మల్లన్న జాతరకు తరలివచ్చిన భక్తులు



పట్నాలు వేస్తున్న ఒగ్గు పూజారులు

ఓదెల, మే 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కుటుంబాలతో తరలివచ్చి పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు చేరుకొని ఆలయంలో స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులు ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించారు. కోడె మొక్కులను చెల్లించారు.

ఉచిత వైద్య శిబిరం

మంథనిరూరల్, మే11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుంజపడుగు గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మున్నూరు కాపు కమ్యూనిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో కరీంనగర్‌కు చెందిన మెడికవర్ ఆసుపత్రి సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న వారికి బీపీ, షుగర్, గుండెకు సంబంధించిన రోగ నిర్ధారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీక్షిత్, వైద్య సిబ్బంది గుర్రం కిరణ్, కోట కరుణాకర్, హరీష్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

- రెండున్నరేళ్ల క్రితం నాటి రూ.30లక్షల పనికి బిల్లు రికార్డు
- సంబంధం లేదంటూనే సంతకాలు పెట్టిన ఇంజనీర్లు
- ఆసుపత్రి భవన నిర్మాణంలోనూ అంతా గోల్‌మాల్
- నామినేషన్లు, ఓచర్ బిల్లుల్లో రాసుకున్నోళ్లది... రాసుకున్నంత...



ఐఏఎస్‌ల పాలనలోనూ నకిలీ బిల్లులు

కోల్‌సిటీ, మే 11(ఆంధ్రజ్యోతి): నకిలీ బిల్లులు, పనులు, కుంభకోణాలకు పెట్టింది పేరు రామగుండం నగరపాలక సంస్థ... గతంలో రోడ్డు వేయకుండానే వేసినట్టు బిల్లులు దండుకున్న చరిత్ర కార్పొరేషన్‌ది. కొనుగోలు చేయకుండానే కొనుగోలు చేసినట్టు బిల్లులు రికార్డు చేసుకున్నారు. కాలువల పూడికతీత మొదలు, అంతిమ సంస్కారాల వరకు దేనిని వదలకుండా అందినంత దండుకున్నారు. వాహనాలు రాకుండానే కోట్ల రూపాయల ఓచర్ బిల్లులు ఇచ్చి కుంభకోణాలకు పాల్పడ్డారు. మూలనపడిన వాహనాలకు డీజిల్ రాసుకుని లక్షలు దండుకున్నారు.

కార్పొరేషన్‌లో ప్రస్తుతం ఇద్దరు ఐఏఎస్‌ల ఆధ్వర్యంలో పాలన సాగుతుంది. అవకతవకలకు, అవినీతికి అవకాశం లేకుండా పాలనను గాడిన పెడుతున్నారని ప్రజలు భావిస్తున్న తరుణంలో ఇంజనీరింగ్ విభాగం లో జరుగుతున్న అవినీతి మరోమారు పాలనలోని డొల్లతనాన్ని బయట పెడుతుంది. కార్పొరేషన్‌లో రూ.3కోట్ల నామినేషన్ పనుల బిల్లులను రెండు సార్లు కార్పొరేషన్ పాలకవర్గం తిరస్కరించింది. అయినప్పటికీ చాలా ఫైళ్లు ఇప్పటికే బిల్లులకు ఎక్కాయి. తాజాగా రెండేళ్ల క్రితం అధికారులు తిరస్కరించి మూలన పడవేసిన ఒక ఫైల్‌కు ఇటీవల పాత తేదీల్లో రికార్డు చేసి బిల్లుకు సిఫార్సు చేసిన ఉదంతం ఇప్పుడు కార్పొరేషన్‌లో చర్చనీయాంశమైంది. కార్పొరేషన్ పరిధిలో నిర్మాణ వ్యర్థాల తొలగింపు, ఇతర పనుల పేర 2022లో రూ.30లక్షలు మంజూరు చేశారు. ఈ పనులను ఒక సొసైటీ కాంట్రాక్టు పొందింది. తరువాత సదరు కాంట్రాక్టర్ మరణించాడు. సొసైటీ సభ్యులకు సమాచారం లేకుండానే బిల్లులు రికార్డు కావడంతో కొంత వివాదం నెలకొన్నది. దీనిపై అభ్యంతరాలు రావడంతో ఫైళ్లు పక్కకు పడవేశారు. ఏ ఇంజనీర్ పనులు చేయించాడు, ఏ ఇంజనీర్ చెక్ మెజర్ చేశాడనే విషయంలో వివాదాలు చెలరేగాయి. ఎవరికి

(మిగతా 8వ పేజీలో)

● ఆసుపత్రి పనుల్లోనూ గోల్‌మాల్...

గోదావరిఖని పట్టణంలో ఒక ఆసుపత్రి భవన నిర్మాణ పనుల రికార్డుల్లో కూడా గోల్‌మాల్ జరిగినట్టు తెలుస్తుంది. వాస్తవానికి సైట్ కండీషన్‌ను బట్టి ఇంజనీర్లు అంచనాలు తయారు చేసి భవన నిర్మాణాల విషయంలో సాంకేతిక అనుమతులు తీసుకుంటారు. సైట్ కండీషన్లను బట్టి కొంత మేర డీవియేషన్లు రాసేందుకు అవకాశం ఉంటుంది. కానీ సదరు భవనం విషయంలో భవన నిర్మాణాలు, రికార్డుల విషయంలో పూర్తిగా నిబంధనలను తుంగలో తొక్కినట్టు తెలుస్తున్నది. గ్రౌండ్, ఫస్ట్‌ఫ్లోర్‌లో భవన నిర్మాణం జరుగాల్సి ఉండగా కేటాయించిన నిధులను గ్రౌండ్ లెవల్‌లోనే మెజార్టీగా ఖర్చు అయ్యే విధంగా రికార్డు చేసినట్టు తెలుస్తుంది. ముఖ్యంగా పుట్టింగ్‌లు, కాం క్రీటు, డస్ట్, పునాదుల్లో సీఆర్, ఆర్‌ఆర్‌కు బదులు బ్రిక్ వర్క్, స్టీల్ సైతం అంచనాలకు రెట్టింపు స్థాయిలో రికార్డు చేసినట్టు సమాచారం. ముఖ్యంగా సీఆర్, ఆర్‌ఆర్ విషయంలో రేటు 80శాతం తేడా ఉంటుంది. మొదటి అంతస్థు నిర్మించాల్సి ఉండగా నిధులు అయి పోయాయనే సాకుతో పెండింగ్‌లో పెట్టినట్టు తెలుస్తు న్నది. ఈ డివియేషన్‌ను కార్పొరేషన్‌లోని ఒక ఉన్నతా ధికారి సిఫార్సు చేయడం ఇప్పుడు వివాదాస్పదమైంది.

రైతులు అధైర్యపడొద్దు

- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిన రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్పష్టం చేశారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆదివారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వర్షం వల్ల ధాన్యం తడిస్తే ధాన్యంపై ఉప్పు నీళ్లు చల్లితే రంగు మారకుండా, గింజ నలుపు రంగులోకి మారకుండా ఉంటుందని సూచించారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్, గౌరెడ్డిపేట కేంద్రాల్లో కొంతమేర ధాన్యం తడిసిందన్నారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయిస్తానని, తూకం వేసిన తరువాత బస్తాలను వేరుగా ఉంచితే రైస్‌మిల్లర్లకు పంపించేందుకు చర్యలు తీసుకుంటానని, నిర్వాహకులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ మార్కెట్లో సుమారుగా 16 వేల క్వింటాళ్ల వరకు ధాన్యం వచ్చిందని, ఇందులో 11 వేల క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు పేర్కొన్నారు. ధాన్యాన్ని వేగంగా కొనుగోలు పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఎలాంటి కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి నిర్ణీత గడువులోగా చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మార్కెట్ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, డైరెక్టర్లు, మాజీ చైర్మన్ జడల సురేందర్, మార్కెట్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు భూషణవేన సురేష్ గౌడ్, నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, అమ్రేశ్, పాగాల శ్రీకాంత్, మసూద్, నదీం, బూతగడ్డ అజయ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లపై పడిన టార్పాలిన్



ఎలిగేడు, మే 11 (ఆంధ్రజ్యోతి): లాలపల్లిలో ఆదివారం భారీ గాలి దుమారానికి ధాన్యంపై కప్పిన టార్పాలిన్ కవర్ పక్కన ఉన్న 11కేవీ విద్యుత్ వైర్లపై పడింది. రెండు, మూడు రోజులుగా గాలిదుమారంతోపాటు వర్షం కురవడంతో రైతులు వడ్లను కాపాడడం తలకు మించిన భారంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గన్నీసంచుల కొరత, హమాలీ, కూలీల కొరత కొట్టొచ్చినట్టు కనిపించింది.

కార్మికులు సమ్మెను వ్యతిరేకించాలి



సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, మే 11(ఆంధ్రజ్యోతి): రాజకీయ పార్టీల అనుబంధ సంఘాలైన కార్మిక సంఘాలు రాజకీయ ఎజెండాను అమలు చేయడానికి, కార్మిక సంఘాల ఉనికి చాటుకోవడానికి ఈనెల 20న చేస్తున్న రాజకీయ సమ్మెను సింగరేణి కార్మికులు వ్యతిరేకించాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్(బీఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి సారంగపాణి కార్మికవర్గానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం బీఎంఎస్ కేంద్ర కార్యాలయంలో యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో విపత్కర పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా ప్రజలకు, ప్రభుత్వాలకు రాజకీయాలకు అతీతంగా మద్దతు పలుకాల్సిన రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు సమ్మెకు వెళ్లడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, రక్షణ, మౌలిక సదుపాయాలు, ఆర్థిక ప్రయోజనం లేని రాజకీయ ప్రేరేపిత సమ్మెను వ్యతిరేకించాలన్నారు. దేశంలో ఉన్న పరిశ్రమల కార్మికులు, ఉద్యోగులు ప్రజలు అప్రమత్తంగా ఉండి దేశానికి అండగా ఉండాలని, సంక్షోభ సమయంలో సమ్మెకు పిలుపునివ్వడం దేశ సమగ్రతను విఘాతం కల్పించే విధంగా ఉంటుందని గమనించాలన్నారు. యూనియన్ నాయకుడు కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, మేడ రామ్మూర్తి, పెంచాల వెంకటస్వామి, తుమ్మ గట్టయ్య, పుప్పాల నాగేంద్ర ప్రసాద్, సల్ల వేణు పాల్గొన్నారు.

ఇరుకు జంక్షన్‌తో ఇబ్బందులు



రాజేష్ థియేటర్ చౌరస్తా వద్ద ఇరుకు రోడ్డు

కళ్యాణ్‌నగర్, మే 11(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని రాజేష్ థియేటర్ చౌరస్తా ఇరుకుగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం 16 టైర్ల లారీ మార్కండేయ కాలనీ నుంచి చౌరస్తా వైపు వెళ్లడానికి లారీ డ్రైవర్ ఇబ్బందికి గురయ్యాడు. లారీని టర్నింగ్ చేస్తుండగా కొద్ది సేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. రాజేష్ థియేటర్ చౌరస్తా వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. మున్సిపల్ టీ జంక్షన్ నుంచి వచ్చే వారు మార్కండేయ కాలనీకి వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కొందరు రాంగ్‌రూట్‌లో బస్టాండ్ వైపు వెళుతున్నారు. జంక్షన్‌ను విస్తరించాలని కోరినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

తాగునీటికి తల్లడిల్లుతున్న ప్రయాణికులు

- పట్టింపులేని రైల్వే అధికారులు
- ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి



పొత్కపల్లి రైల్వేస్టేషన్‌లో ఉపయోగం లేని కుళాయిలు

ఓదెల, మే 11 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్ లో తాగునీరు లేక ప్రయాణి కులు ఇబ్బం దులు పడుతున్నారు. మండలంలోని పొత్క పల్లి, ఓదెల, కొలనూర్, రైల్వేస్టేషన్లలో ప్రయా ణికులకు తాగునీరు లేక అల్లాడుతున్నారు. అయిన ప్పటికీ పట్టించుకునేవారు కరువ య్యా రు. దీంతో స్టేషన్లకు వస్తున్న ప్రయా ణికులు విధిలేక అధిక ఖర్చులను భరించి నీటి బాటిళ్లను కొనుగోలు చేసి దప్పిగా తీర్చుకుం టున్నారు. 3వ రైల్వేలైన్ నిర్మాణంలో భాగం గా నీటి ట్యాంకులు, నల్లాలు, సామూహిక మరు గుదొడ్లు, చెట్లు ధ్వంసం అయిపోయాయి. మళ్ళీ నాణ్యతతో నీటి ట్యాంకులు, నల్లాలు, మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉన్నప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్లు నీటి కుళాయిలు మాత్రమే నిర్మించి బిల్లులు పొందారు. అయినప్పటికీ ఇవి ప్రస్తుతం ఏ రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు ఉపయోగం లేకుండాపోయాయి. కాంట్రాక్టర్లు చేస్తున్న పనులను పర్యవేక్షించాల్సిన అధికా రులు ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో రైల్వే స్టేషన్లలో ముట్టుకుంటే కింద పడిపోయే నీటి కుళాయిలు, నెట్టివేస్తే ఊడిపోయే దివ్యాంగుల ప్రత్యేక మరుగుదొడ్లు దర్శనమిస్తు న్నాయి. ఒక్కో మరుగుదొడ్డికి రూ.లక్ష చొప్పున మూడు నిర్మించారు. దాదాపు రూ. 35 లక్షల నిధులతో నీటి సౌకర్యం పేరుతో నల్లాలు, కుళాయిలు నిర్మించి అవే పాత ట్యాంకులను కొనసాగు తున్నారు. వీటికి పైపులైన్ కనెక్షన్లు లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. కాంట్రాక్టర్లు మాత్రం పనులు పూర్తి చేసినట్లుగా నిధులను పొంది చేతులు దులుపుకున్నారు. వీరి వైఖరి వల్ల రైల్వే స్టేషన్లలో ప్రయా ణికులు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. పొత్కపల్లిలో ప్రయా ణికులు హోటల్‌కు వెళ్లి నీరు అడిగితే చాయ్ తాగాల్సిందే. లేకుంటే కిలోమీటర్ దూరం నడిచి వెళ్తే గాని వాటర్ బాటిళ్లు అందు బాటు లో లేవు. అధికారులు మాన వత దృక్ప థంతో స్పందించి చర్యలు తీసుకోవాలని ప్ర యా ణికులతోపాటు వివిధ గ్రామాల ప్రజలు, రైల్వే ఉన్నతాధికారులను కోరుతు న్నారు.



మౌలిక సౌకర్యాలు లేని పొత్కపల్లి రైల్వే స్టేషన్

తాగునీటి కొరత అధికంగా ఉంది

ఎండి ఫసోద్దీన్, కార్మికుడు, పొత్కపల్లి



రైల్వేస్టేషన్‌లో తాగునీటి కొరత అధికంగా ఉంది. రైళ్ల రాకపోకల సమ యంలో ప్రయాణికులు తాగునీటి కోసం సమీపంలోని ఇండ్లకు వెళ్ళి దప్పిక తీర్చుకుంటున్నారు. ఈ విధంగా కొన్నేళ్లుగా కొనసాగుతుంది. గతంలో రైల్వే స్టేషన్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి దప్పిక తీర్చేవారు. ఇప్పుడు ఎక్కడ కూడా కనబడడం లేదు.

తనిఖీలు ముమ్మరం

ఓదెల, మే 11 (ఆంధ్రజ్యోతి): భారత్, పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా రామగుండం కమిషనరేట్ బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా ఆదివారం ఏసిపి కృష్ణ, సిఐ సుబ్బారెడ్డి పర్యవేక్షణలో పొత్కపల్లి రైల్వేస్టేషన్లో బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్‌లో అనుమానిత స్థలాల్లో తనిఖీలు నిర్వహించారు. పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



పొత్కపల్లి రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బంది

హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను కలిసిన న్యాయవాదులు



చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్‌ను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు

జ్యోతినగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్‌ను ఆదివారం ఎన్టీపీసీ వీఐపీ గెస్ట్‌హౌజ్(జ్యోతిభవన్)లో గోదావరిఖని బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలి శారు. మహారాష్ట్ర నుంచి సిద్దిపేట వెళుతున్న జస్టిస్ ఇక్కడి గెస్ట్‌హౌజ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. శారదానగర్‌లో నిర్మిస్తున్న కోర్టు భవనాలకు నిధులు కేటాయించి త్వరగా పూర్తయ్యేలా చూడాలని కోరారు. చీఫ్ జస్టిస్‌ను కలిసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, జాయింట్ సెక్రెటరీ ముచ్చకుర్తి కుమార్, కార్యవర్గ సభ్యులు రాగం శ్రీధర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచల సునీత, జిల్లా అదనపు న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు, మున్సిఫ్ మెజిస్ట్రేట్ స్వారిక ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

● మరో ఇద్దరికి గాయాలు


నిచిత్ వర్మ (ఫైల్)

వెల్గటూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): వెల్గటూర్ మండలం శాఖాపూర్ వద్ద వరంగల్-రాయపట్నం రాష్ట్ర రహదారిపై ఆదివారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో నిచిత్‌వర్మ(17) అనే బాలుడు మృతిచెందగా ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం రాజక్కపల్లి గ్రామానికి చెందిన దొరిశెట్టి నిచిత్‌వర్మ(17), అతడి స్నేహితుడు పత్తిపాక కీర్తి చంద్ర(17) శాఖాపూర్‌లోని వాటర్‌ప్లాంట్‌కు స్కూటీపై నీళ్ల కోసం వెళ్లారు. బెజ్జంకి మండలం బేగంపేటకు చెందిన అన్నాజి విక్రం(20) అనేవ్యక్తి మరొకరితో కలిసి కరీంనగర్ వైపు బైక్‌పై అతివేగంగా వెళ్తూ స్కూటీని ఢీకొట్టాడు. స్కూటీపై వెళ్తున్న నిచిత్‌వర్మ, కీర్తిచంద్రలకు తీవ్రగాయాలు కాగా కుటుంబసభ్యులు కరీంనగర్ ఆసుపత్రికితరలించారు. నిచిత్‌వర్మ పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ మృతి చెందాడు. కీర్తి చంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా మృతుడు నిచిత్‌వర్మ ప్రస్తుతం ఇంటర్మీడియట్ పూర్తిచేసి, హనుమాన్ మాల ధరించాడు. ఒక్కగానొక్క కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి. మృతుడి తండ్రి దొరిశెట్టి సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బైకు నడిపిన అన్నాజి విక్రమ్‌పై కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై వివరించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి


ముత్యం రెడ్డి (ఫైల్)

గన్నేరువరం, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పారువెల్ల గ్రామపరిధిలోని దుబ్బపల్లికి చెందిన ఏలేటి ముత్యంరెడ్డి (63) పురుగులమందు తాగగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందాడు. ఎస్ఐ తాండ్ర నరేష్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలేటి ముత్యం రెడ్డి గతంలో అడవిపంది దాడిలో గాయపడగా నాడీవ్యవస్థ దెబ్బతింది. కొద్దిరోజులు మంచానికే పరిమితం అయ్యాడు. దీంతో అనారోగ్యసమస్యలు తీవ్రమవడంతో మనస్థాపానికి గురై శుక్రవారం అర్ధరాత్రి ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందాడు. ముత్యంరెడ్డి భార్య పుష్పలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తాండ్ర నరేష్ తెలిపారు.

చికిత్స పొందుతూ రైతు మృతి

పెద్దపల్లి రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుర్రాంపల్లి గ్రామానికి చెందిన అటుకుల రవిందర్‌రెడ్డి (45) అనే రైతు చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య తెలిపిన వివరాల ప్రకారం రవిందర్‌రెడ్డి వ్యవసాయ కూలీ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడని, ఇటీవల కూతురు వివాహం చేయగా ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ అయ్యాయని మద్యానికి బానిసైనట్లు తెలిపారు. ఈనెల 9న రాత్రి పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లి ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించగా ఆదివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు.

ట్రాక్టర్ కిందపడి యువకుడి మృతి


మృతి చెందిన మల్లేష్

ముత్తారం, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మైదంబండ గ్రామానికి చెందిన పందుల మల్లేష్ (17) అనే యువకుడు ఆదివారం ట్రాక్టర్ కింద పడి మృతి చెందినట్లు ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన పందుల శేఖర్‌కు చెందిన ధాన్యాన్ని ట్రాక్టర్‌లో లోడ్ చేసేందుకు మల్లేష్ వెళ్ళగా వడ్లను నిమ్మల కుమార్ చెందిన ట్రాక్టర్‌లో లోడ్ చేస్తున్నారు. ఒక్కసారిగా ట్రాక్టర్ ముందుకు వెళ్ళడంతో అదుపు చేసేందుకు మల్లేష్ ప్రయత్నించగా టైర్ కింద పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో అక్కడే ఉన్న రైతులు మల్లేష్‌ను హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

కోరుట్ల, మే 11 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన గౌడుగు రాజవ్వ(75) అనే వృద్ధురాలు గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆదివారం మృతిచెందినట్లు కోరుట్ల ఎస్ఐ2 రామచంద్రుడు తెలిపారు. రాజవ్వ కోరుట్ల పట్టణంలో కూలి పని చేస్తూ జీవిస్తోంది. అర్బన్ కాలనీ వద్ద జాతీయరహదారిని దాటుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. రాజవ్వ కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ రామచంద్రుడు తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్యాయత్నం

తిమ్మాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మన్నెంపల్లి గ్రామానికి చెందిన ఓవ్యక్తి పురుగులమందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్నెంపల్లి గ్రామానికి చెందిన తిరుపతిరావు ఆదివారం తన భార్యకు ఫోన్‌చేసి తను గడ్డిమందు తాగినట్లు తెలిపాడు. వెంటనే ఆమె స్థానికులకు సమాచారం అందించగా వారు సంగంపల్లి గ్రామశివారులో అపస్మారకస్థితిలో ఉన్న తిరుపతిరావుని గుర్తించారు. వెంటనే అతడిని 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. కొన్ని నెలలక్రితం తిరుపతిరావు కొడుకు నిఖిల్‌రావు ఆన్‌లైన్‌లో గేమ్ ఆడి డబ్బులను పోగొట్టుకొని మన్నెంపల్లి శివారులో బావిలోపడి మృతిచెందాడు. అప్పటి నుంచి మనస్థాపంతో ఉన్న తిరుపతిరావు ఆదివారం పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కాల్వశ్రీరాంపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇదిలాపూర్ గ్రామ శివారులో ఆదివారం కాల్వశ్రీరాంపూర్ మండలం జాఫర్‌ఖాన్‌పేటకు చెందిన చొప్పరి సదానందం ద్విచక్ర వాహనంపై వస్తుండగా జమ్మికుంట నుంచి గోదావరిఖనికి వెళ్తున్న కారు ఢీకొంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారుడు సదానందం కాళ్లకు,తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన సదానందంను ఆటోలో మెరుగైన వైద్యం కోసం పెద్దపల్లికి తరలించారు. గ్రామస్థులు కారును అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించారు.

ఈతకు వెళ్లి బాలుడి మృతి


మణిచరణ్(ఫైల్)

రాయికల్, మే 11 (ఆంధ్రజ్యోతి): రాయికల్ మండలం కుమ్మరిపల్లిలో ఈతకు వెళ్లి జగిత్యాలకు చెందిన మణిచరణ్ (13) ఆదివారం మృతిచెందాడు. జగిత్యాలకు చెందిన బింగిరాధ చిన్న కుమారుడు మణిచరణ్ రాయికల్‌లోని అమ్మమ్మ ఇంటివద్ద ఉండి స్థానికప్రైవేట్ పాఠశాలలో 9వతరగతి చదువుతున్నాడు. కుమ్మరిపెల్లిలోని బంధువుల ఇంటికి ఆదివారం వెళ్లి ఈత కొడతామని వ్యవసాయ బావిలో దిగగా ఈతరాకపోవడంతో నీటిలో మునిగి మృతిచెందాడు.

రోగుల సంరక్షణలో నర్సుల పాత్ర కీలకం

నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



జగిత్యాల/కళ్యాణ్‌నగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): రోగుల సంరక్షణలో కనిపించే దేవుళ్లలా పని చేసేవారు నర్సులు. తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా రోగులకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా నర్సులు పని చేస్తున్నారు. అంతర్జాతీయ నర్సింగ్ డేను యేటా మే 12న ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టిన రోజు సందర్భంగా నర్సింగ్ డేను జరుపుకుంటారు. తమకు ఎన్ని కష్టాలున్నా విధుల్లో అంకితభావంతో పని చేసేవారు నర్సులు. కరోనా మహమ్మారి సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఎంతో మందిని కాపాడారు. ప్రపంచంలో ఆరోగ్య కార్యకర్తల్లో సగానికి పైగా నర్సులు ఉన్నారు. విధుల్లో ఒత్తిడికి గురి కావడం, రోగుల సంరక్షణలో ఏదైన జరుగరానిది జరిగినప్పుడు రోగి బంధువులు నర్సులనే లక్ష్యం చేస్తూ దాడులకు, బెదిరింపులకు పాల్పడడం, కొన్ని సందర్భాల్లో నర్సులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోతున్నారు. రోగులకు చికిత్స అందించే సమయంలో వారికి సరైన రక్షణ, సౌకర్యాలు లేకపోవడం, రోగుల నుంచి సంక్రమించే వ్యాధులను వారిని వేధిస్తున్నాయి. ఎందరో అంటువ్యాధుల బారిన పడి ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా వృత్తినే పరమావధిగా భావించే నర్సులు రోగులకు అపారమైన సేవలందిస్తూ వారి ప్రాణాలను కాపాడడంలో నర్సుల పాత్ర కీలకం.

సేవ చేయడమే లక్ష్యం...

- సౌందర్య, నర్సింగ్ సూపరింటెండెంట్



ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రోగులకు సేవలు అందించడమే తమ లక్ష్యం. కరోనా సమయంలో కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించా. విధుల్లో ఇబ్బంది అయినా తట్టుకుంటున్నాం.

మిలటరీలో నర్సుగా చేరుదామనుకున్నా..

- సుమలత, నర్సు



ఆర్మీలో పని చేసే వారికి సేవ చేసేందుకు మొదట మిలిటరీలో నర్సుగా చేరాలనుకున్నా. ప్రయత్నం విఫలమయ్యింది. ఎంఎస్ నర్సింగ్ చేసి ప్రభుత్వ నర్సుగా నాలుగు సంవత్సరాల క్రితం జాయిన్ అయ్యా. ఎందరో రోగులు అవస్థతో వస్తుంటారు. వారికి రోగం నయం చేసిన తరువాత వారు పెట్టే దీవెనలు ఆనందాన్ని కలిగిస్తాయి.

రోగులను కంటికి రెప్పలా కాపాడతాం

-ప్రమిత, హెడ్ నర్సు, వైద్య సేవా అవార్డు గ్రహీత, రాయికల్



కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి కొవిడ్ వార్డుల్లో విధులు నిర్వహించాం. మేము దగ్గరుండి అన్ని రకాలుగా భరోసా కల్పించగా ఎంతో మంది మళ్లీ ఆరోగ్యంగా ఇంటికి వెళ్లడం సంతోషాన్నిచ్చింది. డాక్టర్లు సూచించిన చికిత్సలను రోగులకు అందిస్తూ కంటికి రెప్పలా కాపాడుతూ అంకిత భావంతో సేవలు అందిస్తున్నాం.

రెండు బైక్‌లు ఢీ

● ఒకరికి తీవ్రగాయాలు

శంకరపట్నం, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తా వద్ద రెండుబైక్‌లు ఢీకొని ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కేశవపట్నం గ్రామానికి చెందిన అక్కపల్లి లింబాద్రి బైక్‌పై కేశవపట్నం మెయిన్ రోడ్డుకు వస్తుండగా అంబేద్కర్ చౌరస్తా నుంచి కేశవపట్నంలోకి వెళ్తున్న బైక్ ఢీకొంది. దీంతో లింబాద్రి తన బైక్‌పై నుంచి కిందపడి పోయాడు. ఈ ఘటనలో లింబాద్రి కాలు విరిగింది. గమనించిన స్థాని కులు వెంటనే 108లో హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

బీట్ ఆఫీసర్‌పై దాడి.. ఒకరిపై కేసు నమోదు

చందుర్తి, మే 11 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా కలపను తరలి స్తున్న వ్యక్తిని అడ్డుకున్న అటవీశాఖ అధికారిపై ఓ కలప స్మగ్లర్ దాడి చేసిన సంఘటన చందుర్తి మండలం దేవునితండాలో శనివారం జరిగింది. చందుర్తి ఎస్ఐ అంజయ్య కథనం ప్రకారం దేవునితండా చెందిన అజ్మీరా తిరుపతి అనే వ్యక్తి సనుగుల అటవీ ప్రాంతం నుంచి కలపను తరలిస్తుండగా బీట్ ఆఫీసర్ బాలకృష్ణ అడ్డుకోవడంతో తిరుపతి అటవీశాఖ అధికారిపై దాడికి పాల్పడ్డాడు. బీట్ ఆఫీ సర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుపతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆదివారం తెలిపారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ


రాజన్న ఆలయ ఆవరణలో భక్తులు

వేములవాడ రూరల్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఆలయ ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు క్యూలైన్ల ద్వారా ఆలయంలోకి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఓదెల, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలం లోని గుంపులలో ఆదివారం అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. గుంపుల సమీపంలోని మానేరువాగు నుంచి ఇసు కను అనుమతి లేకుండా తరలిస్తున్నారనే సమాచారంతో వెళ్లి పరిశీలించగా ఇసుక ట్రాక్టర్ పట్టుబడిందని, అలాగే సంబంధిత వ్యక్తిపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్సై తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.


గుంపులలో పట్టుకున్న ఇసుక ట్రాక్టర్

షాపులోకి దూసుకెళ్లిన గ్రానైట్ లారీ

హుజూరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణంలో ఆదివారం తెల్లవారు జామున గ్రానైట్ లారీ షాపులోకి దూసుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ నుంచి గ్రానైట్ లారీ హుజూరాబాద్‌కు వస్తున్నాడు. ఈ క్రమంలో బస్టాండ్ నుంచి ఆర్టీసీ బస్సు బయటకు వెళ్తుండగా, బస్సును చూసిన గ్రానైట్ లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో పక్కనే కరెంట్ స్తంభాన్ని ఢీ కొని షాపులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు వెనుక భాగం పాక్షికంగా దెబ్బతింది. షాపులో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అలాగే బస్టాండ్ ఏరియాలో సుమారు 6గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లారీని తొలగించారు. లారీడ్రైవర్‌పై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు.


హుజూరాబాద్‌లో షాపులోకి దూసుకెళ్లిన గ్రానైట్ లారీ

రోడ్డు పక్కన నిల్చున్న యువతిని ఢీకొట్టిన కారు

● సంఘటన స్థలంలోనే మృతిచెందిన యువతి

● మరొకరి పరిస్థితి విషమం



మృతి చెందిన మౌనిక

చిగురుమామిడి, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుందరగిరి గ్రామ శివారులో హుస్నాబాద్-కరీంనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న ఓ ఫంక్షన్‌హాల్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందింది. ట్రైనీ ఎస్సై జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా జాబితాపూర్‌కు చెందిన మౌనిక(24) తన సోదరుడితో కలిసి సుందరగిరి గ్రామానికి చెందిన వారి బంధు వుల వివాహానికి వచ్చారు. గ్రామశివారులో ఉన్న ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహానికి హాజరై భోజనం చేసి సోదరుడితో కలిసి బయటకు వచ్చి రోడ్డు పక్కన నిల్చున్నారు. ఇంతలో హుస్నాబాద్ నుంచి కారు(టీఎస్ 02ఇజడ్9907) వేగంగా వచ్చి ఇద్దరిని ఢీకొట్టింది. దీంతో మౌనిక సంఘటన స్థలం లోనే మృతిచెందింది. మౌనిక సోదరుడికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమ్మిత్తం కరీంనగర్‌కు అంబులెన్స్‌లో తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కోరుట్ల రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి) : కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఎఖీన్‌పూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురిని సీసీఎస్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. కాకతీయ కాలువను ఆనుకొని ఉన్న వ్యవసాయ క్షేత్రంలో పేకాట ఆడుతున్న వారిని గుర్తించి వారి వద్ద రూ.12,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోరుట్ల పోలీస్ స్టేషన్‌కు తరలించగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఒకరిపై దాడి.. కేసు నమోదు

వీణవంక, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన అమ్మ మహేందర్ తన ఇంటి పక్కన నిర్మాణ పనులు చేస్తుండగా అదే గ్రామానికి చెందిన ఎజ్జారాజు అడ్డుకున్నాడు. బూతులు తిడుతూ కర్రతో దాడి చేయగా మహేందర్ తలకు గాయాలయ్యాయి. మహేందర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా రాజుపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రొబేషనరీ ఎస్ఐ సాయికృష్ణ తెలిపారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

● వేములవాడలో పట్టువస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

● ధర్మపురిలో పూజల్లో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

వేములవాడ రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయం నాంపల్లి గుట్టపై వెలసిన శ్రీ భూనీలా సహిత లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణం ఆదివారం వైభవంగా జరిగింది. ఉదయం ఆలయంలో స్వామి వారికి అభిషేకం, హోమం, బలిహరణం నిర్వహించారు. కొండపైనున్న ఆలయం నుంచి స్వామి వారి ఉత్సవమూర్తులను పూలతో అందంగా అలంకరించిన కల్యాణ వేదిక వద్దకు డప్పుచప్పుల్లు, కళాకారుల నృత్యాల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ , రాజన్న ఆలయ ఈవో కె వినోద్‌రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు రాచకొండ రామాచారిసంధ్యారాణి దంపతులు కన్యాదాతలుగా వ్యవహించగా, అర్చకులు రాచకొండ విజయేంద్రచారి, రామకృష్ణాచారి, హర్షవర్ధనచారి ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణతోపాటు అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతీఒక్కరి బాధ్యత అన్నారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా కరీంనగర్ సజ్జప్ప కళాక్షేత్రం, సజ్జప్ప కూచిపూడి డ్యాన్స్, మ్యూజిక్ అకాడమీ వారి కళాప్రదర్శనలు అందరిని అలరించాయి. కళాకారులను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సన్మానించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవానికి వరంగల్‌కు చెందిన తోపుచెర్ల శ్రీనాథ్‌స్వాతి దాతలుగా వ్యవహరించగా. ముస్తాబాద్‌కు చెందిన రాసమడుగు నర్సింగారావు భక్తులకు తాగునీరు అందించారు. కల్యాణం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవోలు శ్రీనివాస్, అశోక్, ఈఈ రాజేశ్, డిఈ మహిపాల్ రెడ్డి, సూపరిండెంట్లు వెంకటరాజు, పూజిత, ఆలయ ఇన్‌చార్జి నరేందర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


వేములవాడలో విశేషాలంకరణలో స్వామి వారి ఉత్సవమూర్తులు

ధర్మపురిలో.. నరసింహస్వామి జయంత్యుత్సవాలు

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలో నరసింహ జయంతి ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, అర్చకులు స్వామి వారలకు పురుషసూక్త, శ్రీసూక్త, కల్పోక్త, న్యాసకపూర్వక, శోడషోపచార పూజ నిర్వహించారు. నృసింహ జయంతి సందర్భంగా రాజగోపురాలకు, శ్రీ స్వామి వారలకు, దేవాలయాలకు ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తుల సౌకర్యార్థం అదనంగా మరో రెండు లడ్డు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈ నెల 3 నుంచి ఆరంభమైన నరసింహ నవరాత్రోత్సవాలు ఆదివారంతో ముగిశాయి.

● హోమంలో పాల్గొన్న మంత్రి దామోదర..

ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఆవరణలో గల యాగశాల వద్ద నిర్వహించిన నరసింహ హోమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం పాల్గొ న్నారు. లోకక్షేమార్థం, కుటుంబసౌభాగ్యం కోసం నిర్వహించిన నిత్య నరసింహ హోమంలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహచే ఆలయ అర్చకులు నంబి అరుణ్‌కుమార్, చక్రపాణి కిరణ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి యాగశాల వద్ద భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. యాగశాల వద్ద మంత్రికి ఆలయ అర్చకులు తీర్థ, ప్రసాద వితరణ జరిపి, ప్రసాదాలు బహూకరించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, వేదపారాయణదారు పాలెపు ప్రవీణ్ కుమార్‌శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు.


వేములవాడలో స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాజన్న ఆలయ ఈవో వినోద్


ధర్మపురిలో పూజలందుకుంటున్న నర్సింహస్వామి


ధర్మపురిలో మంత్రి దామోదర రాజనర్సింహకు స్వామి వారి ఫొటోను అందజేస్తున్న ఎమ్మెల్యే,విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, అధికారులు

మద్యం మత్తులో యువకుల హల్‌చల్

- బ్రాందీ షాపుపై దాడి
- ముగ్గురిపై కేసు

కోల్‌సిటీ, మే 11 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ఊర్వశి థియేటర్ సమీపంలోని మెగావైన్స్‌లో శనివారం రాత్రి ముగ్గురు యువకులు మద్యం మత్తులో హల్‌చల్ చేశారు. వైన్స్‌లోని సిట్టింగ్ రూమ్‌లో మద్యం సేవించిన చింటు, మల్లికార్జున్, ఆరీఫ్ అనే యువకులు వైన్స్ కౌంటర్‌లోకి చొరబడి గొడవకు దిగారు. బీరు సీసాలు, ఇతర మద్యం బాటిళ్లను పడేశారు. కౌంటర్‌లోని వ్యక్తులను చంపుతామని బెదిరింపులకు గురి చేశారు. దీంతో మద్యంషాపు నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆదివారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో వీరిపై కేసు నమోదైంది. షాపులోని సీసీ ఫుటేజీలో ఈ దాడి దృశ్యాలు రికార్డు అయ్యాయి. వన్‌టౌన్ పోలీసులు తమదైన పద్ధతిలో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకోగా గొడవకు కారణమైన నిందితుడు మల్లికార్జున్ పరారీలో ఉన్నట్టు తెలుస్తున్నది.

హనుమాన్ జయంతి ఏర్పాట్లు షురూ..

- కొండగట్టులో 20 నుంచి ఉత్సవాలు
- సమన్వయ సమావేశం నిర్వహించని అధికారులు



కొండగట్టు అంజన్న ఆలయం

మల్యాల, మే 11(ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో ఈనెల 20 నుంచి మూడు రోజుల పాటు హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాలకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు. ఆలయానికి రంగులు వేసే పనులు సాగుతున్నాయి. ప్రధాన ఆలయం రాజగోపురం, ప్రాకారం తదితర వాటికి రంగులు వేస్తున్నారు. ఈ పనుల పూర్తికి మరో ముడు రోజులకు పైగా పట్టనుండగా మిగతా ఏర్పాట్లు చేయాల్సి ఉంది. మరికొన్ని చిన్న హనుమాన్ జయంతికి ఏర్పాటు చేసిన వాటినే కొనసాగించనున్నారు. అయితే చలువ పందిళ్లు కోతులతో, అకాల వర్షంతో దెబ్బతినగా వాటికి మళ్లీ మరమ్మతులు చేపట్టాల్సి ఉంది.

● సమన్వయ సమావేశం ఎప్పుడో..?

హనుమాన్ జయంతి ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేసేందుకు గాను ప్రతి ఏటా నిర్వహించే సమన్వయ సమావేశం ఇంత వరకు నిర్వహించలేదు. దీంతో జయంతి ఏర్పాట్లపై ఎవరికి వారే అన్న తీరుగా మారుతోంది. ప్రతి ఏటా జయంత్యుత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా భక్తులు కొండగట్టుకు వస్తుంటారు. దీనికి గాను పదిహేను రోజుల ముందుగానే ఎమ్మెల్యే, కలెక్టర్, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నత అధికారులతో ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై చర్చించి తగు చర్యలు చేపట్టడానికి సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తుంటారు. అయితే ఈసారి పెద్ద జయంతి వేడుకలకు మరో పది రోజుల గడువు మాత్రమే ఉంది. ఉత్సవాల సందర్భంగా పోలీసు, పంచాయతీరాజ్, రెవెన్యూ, మిషన్ భగీరథ, ఆర్టీసీ, ఫైర్, నీటి పారుదల శాఖ తదితర శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించనుండగా ఆయా శాఖల అధికారులు, సిబ్బందికి కేటాయించిన పనులలో ఇదివరకే నిమగ్నం కావాల్సి ఉంది. గత చిన్న జయంతి ఏర్పాట్లే ఇప్పుడు కొనసాగించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నప్పటికీ ఉత్సవాల సందర్భాలలో ప్రతి ఏటా భక్తులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఇప్పటికైనా సమన్వయ సమావేశం నిర్వహించి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు కోరుతున్నారు.



కొండగట్టు ఆలయానికి రంగులు వేస్తున్న సిబ్బంది

హుజూరాబాద్‌లో రూ.200 దొంగ నోట్ల కలకలం



వ్యాపారికి వచ్చిన దొంగ నోటు

హుజూరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం అసలు, నకిలీ నోట్లకు తేడా లేకుండా పోతోంది. తాజాగా హుజూరాబాద్ పట్టణంలోని ఓ కిరాణం షాపులో సామాను తీసుకొని ఓ వ్యక్తి రూ.200 నోట్లు ఇచ్చారు. ఇది గమనించకుండా సదరు వ్యాపారి తీసుకొన్నాడు. వాటిని మరో వ్యక్తికి ఇస్తుండగా రెండు రూ.200నోట్లు నకిలీగా గుర్తించారు. దీంతో వ్యాపారి కంగుతిన్నాడు. దొంగనోట్లు కూడా అసలుకు తేడా లేకుండా ఉండడంతో లబోదిబోమన్నాడు. గతంలో కూడా రూ.500 దొంగ నోట్లు వచ్చిన సంఘటనలున్నాయి. ఇప్పటికైనా పోలీసులు దొంగ నోట్లపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

ఎప్‌సెట్ ఫలితాల్లో అల్ఫోర్స్ చరిత్రాత్మక విజయం



ఎప్‌సెట్‌లో ర్యాంకులు సాధించిన టాపర్లతో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి

సుభాష్‌నగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన ఎప్‌సెట్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థలు చరిత్రాత్మక విజయం సొంతం చేసుకున్నాయి. కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. బి వర్షిత్203, అదిబాఫిర్దోజ్ 206, ఎం ప్రణీత్ 250, కె మనోజ్‌కుమార్ 286, బి శ్రీనిత్య 296, జి కౌశల్‌ప్రియ 339, జి రిషిత 438, జె అనూష 447, కె అర్చన 485, ఎండి అబ్దుల్‌జిషాన్ 551, సిహెచ్ శ్రీనిధి 567, ఎంరోహిత్‌రెడ్డి 606,అబుఉమేర 614, హన్నమహావిష్ 639, పి శ్రీనిత్యరెడ్డి 704, కె శ్రీరామ్ చరణ్732, కె హాసిని 735, రాంసకోరిన్ 738, డి సుమగ్నయ752, ఎల్ శరణ్య762, జి సింధు763, బి అభిజ్ఞ 801, జె వామిక 807, వి అక్షయ్ 831, డి హరిశంకర్ 838, బి భువనకృతి 839, ఎ శశిప్రీతమ్ 853, కె సాయిశ్రేయాన్‌రెడ్డి 908, వి హృషికేష్ 920, మహ్మద్ సఫ్రోజ్ 927, కె గాయత్రి 992, ఎ శ్రీనిజరెడ్డి 997ర్యాంకు సాధించారు.33మంది విద్యార్థులు వెయ్యిలోపు ర్యాంకులు సాధించగా, 72మంది విద్యార్థులు 2000లోపు ర్యాంకులు, 102 మందివిద్యార్థులు 3000లలోపు ర్యాంకులు, 192మంది విద్యార్థులు 5000లలోపు ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించారని అభినందించారు. ఇటీవల ప్రకటించిన ఐఐటి మెయిన్స్ ఫలితాల్లో కూడా అల్ఫోర్స్ మంచి ఫలితాలు సాధించిందని తెలిపారు. 461 మంది విద్యార్థులు ఐఐటి మెయిన్స్‌కు అర్హత సాధించారని తెలిపారు. పటిష్టమైన ప్రణాళికతో బోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషితో ఘనవిజయాన్ని సాధించామన్నారు. రానున్న ఐఐటి అడ్వాన్స్, నీట్ పరీక్ష ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించడానికి అధ్యాపకులు, తల్లిదండ్రుల కృషి ఎంతగానో ఉందని వారందరినీ అభినిందుస్తున్నట్లు తెలిపారు.

● అధ్యాపకులు, తల్లిదండ్రుల సహకారంతో ర్యాంకు సాధించాను..

- అదిబఫిర్దోస్, 206 ర్యాంకు



మా నాన్న చిరువ్యాపారి అయినప్పటికీ మమ్మల్ని బాగా చదివిస్తున్నారు. నేను ఈ ర్యాంకు సాధించడానికి తల్లి దండ్రుల సహకారం, అధ్యాపకుల కృషి ఎంతగానో ఉంది. ఎప్‌సెట్‌లో 206 ర్యాంకురావడం ఉత్సాహాన్నిచ్చింది. నీట్‌లోనూ మంచి ర్యాంకు సాధిస్తాను.

ట్రినిటి విద్యార్థుల విజయభేరి



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి

సుభాష్‌నగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్-2025 ఫలితాల్లో ట్రినిటి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కబనరిచి ర్యాంకుల సాధనతో విజయభేరి మోగించారు. తమ విద్యార్థులు 405, 430, 560, 697, 730, 760, 791, 859, 934, 1104, 1166, 1546, 1619, 1795, 1950 ర్యాంకులు సాధించినట్లు ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. అలాగే 10 వేలలోపు 89 మంది ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను చైర్మన్‌తో పాటు ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి అభినందించారు.

ఎస్ఆర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

గణేశ్‌నగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్ ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ జోనల్‌ఇన్‌చార్జి నేదురు తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అత్యున్నతమైన ఫలితాలను సాధించి ఎస్ఆర్ విద్యాసంస్థల కీర్తిని చాటిచెప్పిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఎం.వినయ్ 149వ ర్యాంకు, ఎం కార్తీక్ 234, జాబిరామ్ 471, సిహెచ్ హన్సిక 539, ఎం రాజా వర్షిత్‌రెడ్డి 564, బి.మాధవ్ 750,కె సంజయ్ 886,జి.శివసాయి,887,ఎన్ పూజిత1077, ఆదిత్య 1304, ప్రాశిత్ 2179, వి అమూల్యశ్రీ 2457, ఎం. రుశీశ్వర్‌రెడ్డి 2672, జే.సహస్ర 3487, కె.తేజశ్రీ 5032, బి.నాగచైతన్య 5565, కె.జాహ్నవి3896, బి ఆదిత్య వర్ధన్5838, అంజిరెడ్డి 6527 , బి.ప్రవళిక 6797, కె.రాకేష్ 6999, మనుష 7052, డి సాయి చందన 7251, ఎం.సుమలత 8005, కటకం శ్రీలేఖ 8088, డి.రాజ్‌కుమార్8323, ఎన్ శ్రీచరణ్ జోషి 8522, అబ్దుల్ రాయన్9213, శివరామ్9333, ఎన్ సాయిశ్రీనిక 9542, బి సహస్ర 9851, రాష్ట్రస్థాయిలో అఖండ విజయాన్ని సాధించిన విద్యార్థులను, ప్రోత్సహించిన వారి తల్లిదండ్రు లను, అధ్యాపకబృందానికి ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సీఈవో, డీజీఎం, జోనల్ ఇన్‌చార్జి, అకడమిక్ డీన్స్ ప్రిన్సిపాల్స్ శుభాకాంక్షలు తెలిపారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో ఎస్ఆర్ విద్యాసంస్థల అధ్యాపకులు

శ్రీచైతన్య విద్యార్థుల విజయఢంకా

సుభాష్‌నగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన ఎప్‌సెట్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ర్యాంకుల ప్రభంజనం సృష్టించారు. గోకులకొండ వైష్ణవి 810, బి మనోజ్ఞ 968, బి సాత్విక్ 1142, పి స్ఫూర్తిశ్రీ 1527, బి శ్రావణి 1803, పి బ్లెస్సీ సుసన్ 2106, పి చందన 2165, పి భరత్‌రెడ్డి 2815, పి అజితేష్ 3016, కె అనూహ్య 3503, వి ప్రవీణ్, వి రిషి 3996, జి అర్చన 4171, ఆర్ శ్రీయాన్ 4246, వి శివాణి 4570, బి స్రవంతి 4957తో పాటు 16 మంది విద్యార్థులు 5000లోపు, 51మంది విద్యార్థులు 10వేల లోపు రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా చైర్మెన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల ప్రణాళిక, అధ్యాపకుల కృషితో విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్ మోహన్‌రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఏజీఎం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



వైష్ణవి (810 ర్యాంకు)



మనోజ్ఞ (968 ర్యాంకు)

శాతవాహన పరిధిలో 14నుంచి డిగ్రీ పరీక్షలు

గణేశ్‌నగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ రెండవ, నాలుగవ, ఆరవ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలు టైం టేబుల్ ప్రకారం మే14 నుంచి యథావిధిగా జరుగుతాయని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా. డి సురేష్‌కుమార్ తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లించిన కళాశాల విద్యార్థులకే పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంకా పరీక్ష ఫీజు చెల్లించని అనేక ప్రైవేటు కళాశాలలు 12వ తేదీలోగా ఫీజు చెల్లిస్తాయని భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలోనే విద్యార్థులకు హాల్‌టికెట్లు జారీ చేస్తామని పేర్కొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఏజెఆర్ ఆటోమోటివ్స్

- ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



ఏజెఆర్ ఆటోమోటివ్ షోరూంను ప్రారంభిస్తున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డులో విట్స్ కళాశాల ఎదురుగా బుల్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ ఏజెఆర్ ఆటోమోటివ్ షోరూం ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి బుల్ మిషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సౌత్ జోన్ హెడ్ వి సోమసుందరం, బుల్ మిషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్టేట్ హెడ్ ఎన్ సురేష్‌బాబు, షోరూం అథరైజ్డ్ డీలర్ అంబటి జోజిరెడ్డితో కలిసి ప్రారంభించారు. కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ బుల్ కంపెనీ ఒక స్టాండర్డ్ పోర్టు, స్టాండర్ట్ క్వాలిటీ, మంచి పెర్ఫార్మెన్స్‌తో ఉంటుందని తెలిపారు. కంపెనీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. లోడ్ వర్క్స్‌గానీ, ఇసుక వర్క్స్‌గానీ, మట్టి పనులకు ఎక్కడ అవసరం ఉన్నా ఈ కంపెనీని తప్పకుండా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. జోజిరెడ్డి మాట్లాడుతూ బుల్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్‌తో గంటకు లీడర్ డీజిల్ ఆదా అవుతుందన్నారు. ఇతర వెహికిల్స్‌కన్నా మెరుగైన పనితీరు, మెరుగైన క్వాలిటీతో ఉంటుందని తెలిపారు. సేవలు అవసరం ఉన్నవారు వెహికిల్ డెమో బుక్ చేసుకోవాలని కోరారు. అలాగే సర్వీస్ విషయంలో కూడా 100 శాతం క్వాలిటీతో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ జగ్గారెడ్డి, సంతోష్, కంపెనీ ప్రతినిధులు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

జూపాకలో అగ్నిప్రమాదం

హుజూరాబాద్ రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జూపాక గ్రామంలో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామంలోని వ్యవసాయక్షేత్రంలోని వరికొయ్యలకు నిప్పుపెట్టడంతో మంటలు పెద్దఎత్తున వ్యాపించాయి. ఈ మంటలు కాస్తా ఇళ్ల సమీపంలోకి వ్యాపించడంతో గ్రామస్థులు వెంటనే బకెట్లతో మంటలను గ్రామస్థులు ఆర్పారు. ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి మంటలను పూర్తిగా ఆర్పేశారు.

- ఉపాధి ఆధారంగా మారుతున్న నామధేయాలు
- అసలు పేరు కొసరుగా మారుతున్న వైనం



వృత్తిపేరే.. ఇంటిపేరు..

జమ్మికుంట రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణానికి చెందిన ఇద్దరు చిన్ననాటి మిత్రులు చాలాకాలం తర్వాత ఓ శుభకార్యంలో కలుసుకున్నారు. బడిలో కలిసి చదు వుకున్న జ్ఞాపకాలను నెమరువేసు కున్నారు. యాంత్రిక జీవనంలో ఇన్నాళ్లు గడిపిన మిత్రుల మధ్య మళ్లీ మాటల చాటింగ్‌లు పెరిగాయి. ఓ రోజు శ్రీనివాస్ అనేమిత్రుడు అనుకోకుండా జమ్మికుంటకు వచ్చాడు. పని పూర్తి చేసుకున్న అనంతరం తన చిన్ననాటి స్నేహితుడైన పొనగంటి సంపత్‌ను కలవాలని అనుకున్నాడు. వెంటనే మిత్రుడికి ఫోన్‌చేశాడు.. కలవడం లేదు. సరేలే అని ఇంటికి వెళ్దామని బయల్దేరాడు. సంపత్ ప్రస్తుతం అక్కడ ఉండటం లేదు. ఈ విషయం తెలియడంతో అక్కడ ఉన్న వారిని అడిగాడు. పొనగంటి సంపత్ అనే వ్యక్తి ఇక్కడ ఉండడని వారు తెలిపారు. దీంతో నిరాశగా తిరుగుప్రయాణం అయ్యాడు. తర్వాత ఈ విషయం తన మిత్రుడికి ఫోన్‌లో వివరించాడు. అప్పుడు సదరు మిత్రుడు సంపత్ అసలు విషయం చెప్పాడు. ఒరేయ్ నేను జేసీబీ(ఎక్స్‌కావేటర్) కొన్నాను. అప్పటి నుంచి నన్ను అందరూ ఇంటి పేరు కాకుండా పేరు పక్కన జేసీబీ సంపత్ పిలుస్తారు. అలా నా ఇంటి పేరు, నాపేరును నాకు తెలియకుండానే మార్చేశారు. మా ప్రాంతంలో జేసీబీ సంపత్ అంటేనే అందరికీ తెలుసని చెప్పాడు. పాతికేళ్లుగా తనవృత్తి తనఇంటి పేరుగా ముద్ర పడిపోయిందని సమాధానం ఇచ్చాడు. ఇలా జమ్మికుంటలో చాలామంది ఇంటిపేర్లు మారిపోయాయి. వారు చేస్తున్న పనే వారి ఇంటి పేరుగా మారింది. వారి ఇంటి పేర్లతో పిలిస్తే ఎవరికీ తెలియదు. వారు చేస్తున్న పని పేరు చెప్పి పిలిస్తేనే అందరికీ అర్థమవుతుంది. అటువంటి వారి గురించి ఓ సారి తెలుసుకుందాం..



జేసీబీ కొన్నాను.. అదే నా ఇంటి పేరుగా మారింది..

- పొనగంటి సంపత్, జమ్మికుంట


వ్యాపార అవసరాల కోసం 28 ఏళ్ల క్రితం జేసీబీ కొన్నాను. జమ్మికుంట పరిసర ప్రాంతాల్లో వ్యవసాయం, పూడికతీత, కాంట్రాక్ట్ పనులు చేసేవాడిని. జమ్మికుంట ప్రాంతంలో మొట్టమొదటిసారి జేసీబీ కొనుగోలు చేయడంతో నాపేరు జేసీబీ సంపత్‌గా మారిపోయింది. ఇప్పుడు పొనగంటి సంపత్ అంటే ఎవరికీ తెలియదు. జేసీబీ సంపత్ అంటే చిన్నపిల్లాడైనా గుర్తుపడతాడు.



వ్యాపారమే నా ఇంటి పేరుగా మారింది

- కర్రె సుబ్బారావు, జమ్మికుంట

జమ్మికుంటలో 40 సంవత్సరాలుగా షాబాద్ బండ వ్యాపారం చేస్తున్నాను. దీంతో నా ఇంటి పేరు బండ సుబ్బారావుగా మారిపోయింది. ఈ పరిసర ప్రాంతాల్లో ఇప్పటివరకు నా ఇంటి పేరు ఎవరికీ తెలియదు. నా పేరు బండ సుబ్బారావు అని పిలిస్తేనే అందరికీ తెలుస్తుంది.



నన్ను పొగాకు కొండయ్య అనే పిలుస్తారు..

- మురికి కొండయ్య, జమ్మికుంట

20 సంవత్సరాల క్రితం పొగాకు వ్యాపారం చేశాను. తర్వాత ఎలక్ట్రికల్ షాప్ పెట్టుకున్నాను. మొదట పొగాకు వ్యాపారం చేశాను కాబట్టి నా పేరు పొగాకు కొండయ్యగా మారిపోయింది. నా సొంత ఇంటి పేరు మురికి కొండయ్య అంటే ఎవరికీ తెలియదు. ఎలక్ట్రికల్ షాపు పెట్టుకున్నప్పటికీ పొగాకు కొండయ్య అని పిలుస్తారు.

టాపర్‌కు సన్మానం



మండల టాపర్ సాహిత్యను సన్మానిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

ఎలిగేడు, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎలిగేడు హైస్కూల్‌లో పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన కోడూరి సాహిత్యను ఆదివారం గ్రామ పంచాయతీ మాజీ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. మండిగ రాజనర్సు, మామిడాలరమేష్, కవ్వంపల్లి నారాయణ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మంజీరా స్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోల్‌సిటీటౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖనిలోని మంజీరా హైస్కూల్‌కు చెందిన 1999-2000 విద్యాసంవత్సరం పదవతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గురువులు రాంరెడ్డి, పూర్ణ సత్యనారాయణ, అజయ్ముద్దీన్, వెంకటలక్ష్మీ, రవీందర్‌ను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పూర్వవిద్యార్థులు శనిగరపు కృష్ణ, విజయ, మాట్ల భానుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

ఓదెల, మే 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన గడ్డం రాజు ఇంటి వద్ద సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవ, నేత్రదానంపై పలువురు అవగాహన కల్పించారు. మృతుడు రాజు చిత్రపటానికి నివాళులు అర్పించారు. నేత్రదాత తల్లి సరోజన, తండ్రి మధునయ్య, సోదరులు సంపత్, వినోద్‌ను అభినందించి జ్ఞాపికను అందజేశారు. ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి బీష్మచారి, వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

పెద్దపల్లి టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లో ఈ నెల 14న జరిగే పౌర హక్కుల సంఘం 5వ మహాసభలను జయప్రదం చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి పిలుపునిచ్చారు. తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం మహాసభ కరపత్రాలు ఆవిష్కరించారు. ప్రజాస్వామికవాదులు, మేధావులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల సుచరిత, నార వినోద్, బి లక్ష్మణ్, బండారి రాజలింగయ్య, నక్క సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి బియ్యం పంపిణీ

పెద్దపల్లి రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): మదర్స్ డే సందర్భంగా పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామానికి చెందిన వృద్ధురాలికి ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకులు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని నాయకులు సూచించారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి

మంథని, మే 11 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీల్లో తనకు పదవీ అవకాశం కల్పించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందజేసినట్లు సీనియర్ కాంగ్రెస్ నేత గోటికార్ కిషన్‌జీ తెలిపారు. మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రేరణతో రాజకీయాల్లోకి వచ్చిన తాను గత 40 ఏళ్లుగా పార్టీలో పని చేస్తూ బీసీలను కాంగ్రెస్ పార్టీలో చేర్పించానని, పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేశానని తెలిపారు. ప్రజాసేవ, పార్టీ సేవలో మరింత ఉత్సాహంగా పని చేయటానికి తనకు జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీల్లో పదవీ ఇవ్వాలని మంత్రి శ్రీధర్‌బాబును కోరానని తెలిపారు.

ఎన్టీపీసీ ఏరియా ట్రాక్టర్ డ్రైవర్లకు పెరిగిన వేతనాలు



విలేకరులతో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

జ్యోతినగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎన్టీపీసీ ఏరియా ట్రాక్టర్ డ్రైవర్లకు వేతనాలు పెరిగాయని, ట్రాక్టర్ యజమానులతో జరిగిన ఒప్పందంలో గతంలో కన్నా 2 వేల రూపాయల వేతనాలను పెంచుతూ ఒప్పందం కుదిరిందని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు ఇ.నరేష్, ఉపాధ్యక్షుడు శంకర్ తెలిపారు. ఆదివారం యూనియన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వేతన ఒప్పందం వివరాలను వెల్లడించారు. 25 సంవత్సరాలుగా ఐఎఫ్‌టియు అనుబంధ రామగుండం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేశామని, మంచి వేతన ఒప్పందాలు చేశామన్నారు. ప్రస్తుత వేతన ఒప్పందం కాలపరిమితి ముగియడంతో మార్చి 3న మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ యజమానులకు లేఖ రాశామన్నారు. ఏప్రిల్ 7న డిమాండ్ నోటీసు పంపించామని, 16న సమ్మె నోటీసు ఇచ్చామని పేర్కొన్నారు. ఈ విషయంలో యజమానులతో మూడుసార్లు చర్చలు జరిగాయని, యజమానుల సానుకూలంగా వ్యవహించడంతో 2 వేల రూపాయల మేరకు జీతం పెంచేలా ఒప్పందం కుదిరిందని తెలిపారు. ప్రతీ ట్రాక్టర్ డ్రైవర్‌కు 26 రోజులకు 17,100 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫారాలు, జత బూట్లు, హెల్మెట్, సంవత్సరానికి ఒక నెల వేతనం బోనస్‌గా చెల్లించాలని, 18 లీవులు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరిందని తెలిపారు. ప్రతీ నెల 10వ తేదీలోగా డ్రైవర్లకు వేతనాలు చెల్లించాలని, డ్యూటీ సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే ట్రాక్టర్ యజమానే బాధ్యత తీసుకోవాలని ఒప్పందం కుదిరిందన్నారు. ఈ వేతన ఒప్పందం రెండేళ్లపాటు ఉంటుందని నరేష్, శంకర్ తెలిపారు. ఒప్పందంలో ట్రాక్టర్ యజమానుల ప్రతినిధులు, యూనియన్ ప్రతినిధులు సంతకాలు చేశారని వారు తెలిపారు.

ఐఏఎస్‌ల పాలనలోనూ నకిలీ బిల్లులు

(5వ పేజీ తరువాయి)

వారుగా సంబంధాలు లేవంటే తప్పించుకున్నారు. ఇప్పుడు మళ్లీ ఈ ఫైల్ బిల్లుకు సిఫార్సు అయినట్టు కార్పొరేషన్‌లో చర్చ జరుగుతుంది.

● మళ్లీ నామినేషన్లు, ఓచర్ బిల్లులు

రామగుండం నగర పాలక సంస్థలో వివిధ కార్యక్ర మాలు, పనులు, అత్యవసరాల పేర మళ్లీ నామినేషన్లు, ఓచర్ బిల్లులు చెల్లింపు నిత్యకృత్యమైంది. కార్పొరే షన్‌లో ఒక పండుగకు టెంట్లు వేసేందుకు టెండర్లు పిలువగా 40శాతం తక్కువ రేటుపై టెండర్లు దాఖలయ్యాయి. మళ్లీ టెంట్ల పేర నామినేషన్లు ఇచ్చి కొందరు కాంట్రాక్టర్ల పేర ఓచర్ బిల్లులు రాయడం ఇప్పుడు వివాదాస్పదమవుతుంది. ఒక కార్యక్రమానికి, మరో కార్యక్రమానికి మధ్య సరఫరా చేసిన సామగ్రి అద్దెల్లో కూడా భారీ వ్యత్యాసం ఉంటుంది. అత్యవసరాల పేర పిలిచే బాక్స్ టెండర్లలో తక్కువ రేటుపై టెండర్లు దాఖలు చేయడం, రికార్డుల్లో తేడాలతో సర్దుబాట్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. దీనికి తోడు కార్పొరేషన్‌లో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులకు సంబంధించి కొనుగోళ్లలో సైతం గోల్‌మాల్ జరిగినట్టు ఆరోపణలు వస్తున్నాయి.

రామగుండం నగరపాలక సంస్థలో గతంలో జరిగిన అవినీతి, కుంభకోణాలు విజిలెన్స్, ఏసీబీ విచారణల్లో వెలుగులోకి రావడం, ఇంజనీర్లు, కమిషనర్లు, అకౌంట్స్ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఇంకా కొన్ని విచారణ దశలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో మళ్లీ కార్పొరేషన్‌లో అవినీతి, అక్రమాలు ఆరోపణలు వస్తుండడం చర్చనీయాంశంగా మారింది.

మురికి నీరు పారేదెలా...!

● వర్షాకాలంలో ఇండ్లలోకి చేరుతున్న నీరు
● కాలువలు నిర్మించాలని కోరుతున్న ప్రజలు

జూలపల్లి, మే 11(ఆంధ్రజ్యోతి): మురికి కాలువల నిర్మాణం సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో ఇండ్లలోకి వర్షం నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వడుకాపూర్‌లో ఎన్నో ఏండ్లుగా మురికి కాలువల నిర్మాణం లేక పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. వెంకట్రావుపల్లి, కాచాపూర్ గ్రామాల మీదుగా వడుకాపూర్ వయా జూలపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మిస్తున్నారు. వడుకాపూర్‌లోని తెనుగువాడ నుంచి ప్రభుత్వ పాఠశాలను ఆనుకొని ఉన్న ప్రధాన మురికి కాలువ చర్చి వరకు డబుల్ రోడ్డు మట్టిపోయడంతో కాలువ మూసుకుపోయింది. దీంతో వర్షాలు పడితే గ్రామంలోని సగం ఇండ్లు వర్షం నీటితో నిండిపోతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ కాలనీ దూళికట్టకు వెళ్ళే దారికి ఉన్న ప్రధాన మురికి కాలువను నిర్మించకపోవడంతో వర్షం నీటితో యేటా కాలనీ ప్రజలు ఇండ్లలోకి నీరు చేరి ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్నా ప్రధాన మురికి కాలువల నిర్మాణం చేయక పోవడంతో గ్రామంలో మురికి నీరు అస్తవ్యస్థంగా మారాయని ప్రజలు మండిపడుతున్నారు. వర్షాలు పడితే తమ బాధలు ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



రోడ్డు కోసం పోసిన మట్టితో నిండిన మురికి కాలువ



ఎస్సీ కాలనీలో మురికి కాలువ దుస్థితి

సింగరేణి స్టేడియంలో క్రికెట్ పోటీలు



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎల్లయ్య

గోదావరిఖని, మే 11(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలోని జీడీకే 2ఇంక్లైన్, 11ఇంక్లైన్ ఉద్యోగులు ఆదివారం గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ ఇన్‌చార్జి సిర్ర మల్లికార్జున్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లయ్య ప్రారంభించారు. ఇరు జట్ల క్రికెట్ టీం సభ్యులకు 11ఇంక్లైన్ ఏఐటీయూసీ ఇన్‌చార్జి సిద్దమల్ల రాజు, పిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్‌ల సహకారంతో టీ షర్ట్స్ పంపిణీ చేశారు. సింగరేణి యువ కార్మికులు సెలవు రోజుల్లో విశ్రాంతి తీసుకోకుండా క్రికెట్ పోటీల్లో పాల్గొనడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుం దని, ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉంటారని ఎల్లయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, సింగరేణి ఆర్‌జీ-1 స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ సంతోష్‌రెడ్డి, నాయకులు పొన్నాల వెంకటయ్య, చెప్యాల భాస్కర్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, జాన్ కెనడీ, ఏవీఎస్ ప్రకాశ్ పాల్గొన్నారు.

కుర్చీలు ఇలా... కూర్చునేదెలా...

కళ్యాణ్‌నగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులు కూర్చోవడానికి కుర్చీలు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. స్కానింగ్ వద్ద కూర్చోవడానికి వేసిన ఓ కుర్చీ కాళ్లు విరిగిపోయి ఉన్నాయి. 15 రోజులుగా కుర్చీలు అలాగే పడి ఉన్నాయి. కుర్చీలను కూడా సిబ్బంది పట్టించుకోకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. వందలాది మంది రోగులు వైద్యం కోసం వస్తున్నా వారికి కనీస ఏర్పాట్లు చేయడంలో వైద్య సిబ్బంది విఫలమయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం మరమ్మతు చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.



జనరల్ ఆసుపత్రిలో విరిగిన కుర్చీలు

దుమ్ము లేస్తోంది...

● ఓవర్‌లోడ్‌తో మట్టి లారీలు ● దుమ్ముతో సతమతమవుతున్న ప్రజలు



పొత్కపల్లి నుంచి ఓవర్ లోడ్ తో వెళ్తున్న మట్టి లారీ

ఓదెల, మే 11 (ఆంధ్రజ్యోతి): మానేరు పరి వాహక గ్రామాల ప్రజలు మట్టి లారీల ఓవర్ లోడ్‌తో ఇబ్బందులు పడుతున్నారు. రాత్రింబవళ్ళు లారీల మోత, ఇండ్లలోకి ఊపిరి పీల్చుకోలేకుండా దుమ్ము దూళితో విలవిలలాడుతున్నారు. ఇసుక క్వారీల వల్ల వేలాది లారీలతో ప్రజల జీవనశైలిని అతలాకుతలమైంది. ఆ గొడవ పూర్తిగా సమసిపోక ముందే ప్రస్తుతం ఇసుక లారీలను మించిన నల్ల మట్టితో వెళుతున్న లారీల మోత ప్రజల కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. పది రోజుల నుంచి జమ్మికుంట మండలం వావిలాల చెరువులో నల్ల మట్టి తవ్వకాలు చేస్తూ ఓదెల మండలం గుంపుల, పొత్కపల్లి మీదుగా సుద్దాల, సుల్తానాబాద్ ఇటుక బట్టీలకు రవాణా చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా లారీలు ఓవర్ లోడ్ తో గ్రామాల నుంచి వెళుతుండడంతో రోడ్డు వెంట ఎగిసిపడుతున్న దుమ్ముకు ప్రజలు సతమతమవుతున్నారు. పొద్దంతా దాదాపు 500 ట్రిప్పులు, రాత్రుల్లలో 800 ట్రిప్పుల నల్లమట్టిని రవాణా చేస్తున్నారు. దీంతో దుమ్ము ఇండ్లలోకి వచ్చి అనారోగ్యం పాలవు తున్నారు. పొద్దంతా తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో సతమతమవుతుండగా దీనికి తోడు మట్టి టిప్పర్ల దుమ్ము, దూళి వల్ల ఇబ్బందులకు గురవుతున్నా మని పొత్కపల్లి, మడక, కనగర్తి, గుండ్లపల్లి గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే టిప్పర్ల కు పైన ఇనుప పట్టీలు అమర్చి అధికంగా మట్టిని లోడ్ చేయడంతో పరదాల నుంచి మట్టి పెల్లలు కింద పడుతున్నాయని, దీంతో వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని గుం పుల, ఇందుర్తి, బయమ్మపల్లి గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మట్టి రవాణా విషయంలో అధికారులను ఫోన్ ద్వారా సంప్రదిస్తే స్పందించడం లేదు.

సింగరేణి సమాచారం

సింగరేణి పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దాలి

గోదావరిఖని, మే 11(ఆంధ్రజ్యోతి): సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలను ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని సింగరేణి డైరెక్టర్ పీఏఅండ్ డబ్ల్యూ, సొసైటీ అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు అన్నారు. అందుకు ప్రణాళిక చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ మేరకు ఆదివారం కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. 9 సింగరేణి పాఠశాలల్లో ఎస్సెస్సీ చదివిన 500 మంది విద్యార్థులలో 53 మంది విద్యార్థులకు 500పైగా మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో బోధన సిబ్బంది మరింత అంకిత భావంతో పనిచేయాలని, అత్యుత్తమ విద్యను అందించాలని కోరారు. సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి సునీల్‌కుమార్, ఎస్‌ఓ టూ డైరెక్టర్ పీఏఅండ్ డబ్ల్యూ సుశీల్ కుమార్, సింగరేణి కొత్తగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయిసుజాత, ఉపాధ్యాయులు డి.ప్రతాప్ పూల్‌సింగ్ పాల్గొన్నారు.

హామీల అమలుకు కృషి

గోదావరిఖని, మే 11(ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ఐఎన్‌టీయూసీ కృషి చేస్తుందని యూనియన్ సెంట్రల్ సెక్రెటరీ గడ్డం తిరుపతి పేర్కొన్నారు. ఆదివారం ఓసీపీ-1 సైటాఫీస్‌లో జరిగిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఈనెల 7, 8, 9 తేదీల్లో హైద్రాబాద్‌లో జరిగిన ఐఎన్‌టీయూసీ కోర్‌కమిటీ సమావేశంలో పెండింగ్ సమస్యలపై చర్చించి, సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర మంత్రులను, సీఎండీ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. పెర్క్స్‌పై ఐటీ రీయింబర్స్ చేయడం, పెండింగ్‌లో ఉన్న విజిలెన్స్ కేసులను ఒకే దఫా పరిష్కరించడం, సొంత ఇంటి పథకం అమలు సాధించుకునే దిశగా యూనియన్ కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 20న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వెంకటస్వామి, ఆరిఫ్, ముదార్, రాజన్న, శంకర్, సంజీవ్, ఆనంద్ పాల్గొన్నారు.

ఖని బస్టాండ్‌లో ఆటో డ్రైవర్ల ఇష్టారాజ్యం



బస్టాండ్‌కు వచ్చే దారిలో అడ్డుగా ఉన్న ఆటోలు

కళ్యాణ్‌నగర్, మే 11(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ఆర్‌టీసీ బస్టాండ్‌లో ఆటో డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో ఆర్‌టీసీ డ్రైవర్లు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి బస్టాండ్ లోపలికి వచ్చే ఆర్‌టీసీ బస్సులకు అడ్డంగా ఆటోలు పెడుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. సీరియల్‌గా ఆటోలు పెట్టకపోవడం, బస్టాండ్‌కు వచ్చే ఇన్ కమింగ్, ఔట్ గోయింగ్ వద్ద ప్రయాణికులను ఎక్కించుకోవడానికి పోటీ పడుతున్నారు. బస్సులు వచ్చే సమయంలో ఆటోలను అడ్డుగా పెట్టడం, హారన్ కొట్టినా తీయకపోవడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. దీంతో బస్సులు ప్రమాదానికి గురికా వాల్సి వస్తుందని డ్రైవర్లు ఆవేదన చెందుతు న్నారు. ఇన్ కమింగ్ పాయింట్ వద్ద ఆటోలను తీసుకువచ్చి ముందుకు పెట్టడంతో మంచిర్యాల నుంచి కరీంనగర్ వైపు వెళ్లే వాహనాలు ఆర్‌టీసీ బస్సులను ఢీకొట్టిన సంఘటనలు ఉన్నాయి. మూడు నెలలక్రితం ఆటోలు అడ్డు రావడంతో శ్రీనగర్‌కాలనీకి చెందిన డంపర్ ఆపరేటర్ ఆటోలను తప్పిస్తుండగా డీసీఎం వ్యాన్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనీల్ అనే సింగరేణి ఉద్యోగి విధులు ముగించుకుని ఎన్‌టీపీసీకి వెళుతుండగా బస్టాండ్ వద్ద ఓ ఆటో డ్రైవర్ అనీల్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. అనీల్ కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటోను ఆపకుండా మానవత్వం చూపించకుండా వెళ్లిపోయాడు. నిత్యం ఆటో డ్రైవర్లు ప్రయాణికులను ఎక్కించుకోవడంలో పోటీ పడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. దీనిపై ట్రాఫిక్ పోలీసులు కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. రాంగ్ రూట్‌లో రావడం, బస్టాండ్ ఇన్‌కమింగ్, ఔట్ గోయింగ్‌ల వద్ద ఆటోలను పోటీగా తిప్పడంతో ఆర్‌టీసీ డ్రైవర్లు ప్రశ్నిస్తే వారిపైనే దాడులకు దిగుతున్నారు. ఆటోలకు ఫైన్‌లు విధిస్తే ప్రజా ప్రతినిధులు పోలీసులకు ఫోన్లు చేసి విడిపించుకోవడం షరామామూలు అయ్యింది. బస్టాండ్ ప్రాంతం యాక్సిడెంట్ జోన్‌గా మారినా ట్రాఫిక్, సివిల్ పోలీసులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

రాత్రి వేళల్లో ఆగడాలు...

రాత్రి సమయంలో చాలా మంది యువకులు ఆగడాలకు పాల్పడుతున్నారు. అర్ధరాత్రి వచ్చే ప్రయాణీకుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు గుంజడం, ఆటో డ్రైవర్ వెంట మరో వ్యక్తిని సహాయకునిగా పెట్టుకుని మహిళలపై దురుసుగా ప్రవర్తించడం, మద్యం సేవించి ఉండడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.

కొన్ని సందర్భాల్లో ప్రయాణికులపై దాడులకు కూడా దిగుతున్నారు. చాలా మంది డ్రైవింగ్ లైసెన్స్, టాప్ నెంబర్లు లేకున్నా ఆటోలను నడుపుతున్నారు. దీనిపై ట్రాఫిక్ పోలీసులు దృష్టి పెట్టాలని కోరుతున్నారు.



బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద ఉన్న ఆటోలు

ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ పేరిట రూ.నలభై కోట్లు స్వాహా

కరీంనగర్ క్రైం, మే 11(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ పేరిట 100 మంది వద్ద 40 కోట్ల రూపాయల వరకు డబ్బులు తీసుకుని ఏడాదిగా జాడలేకుండా పోయాడని బాధితులు ఆదివారం సప్తగిరి కాలనీలోని నిందితుడి ఇంటి వద్ద ధర్నా చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... సప్తగిరి కాలనీకి చెందిన మొలుగూరి సురేష్ స్థానికులను నమ్మించి ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌లో డబ్బులు పెడితే త్వరగా రెట్టింపు లాభాలు వస్తాయని నమ్మించాడు. ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని మరికొందరికి చెప్పాడు. ఇలా 100 మంది వద్ద 40 కోట్ల రూపాయలు తీసుకున్నాడు. కొంతకాలంపాటు డబ్బులకు వడ్డీ చెల్లించడం, ఉద్యోగం ఇచ్చిన వారికి వేతనాలు ఇచ్చాడు. అనంతరం ఎవరికీ చెప్పకుండా మాయమయ్యాడు. ఏడాది కాలంగా సురేష్ బాధితులకు వడ్డీ ఇవ్వడంలేదు. వేతనాలు చెల్లించడం లేదు. దీనిపై కరీంనగర్ టూటౌన్‌లో ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు. ఇప్పటి వరకు సురేష్ జాడ తెలియలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి

కరీంనగర్ టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి టీడీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ వంచ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కరీంనగర్‌లో పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో టీడీపీ శ్రేణులు నిర్మాణాత్మక పాత్ర పోషించాలని అన్నారు. గ్రామాల్లో తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉందన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని, అభివృద్ధి సంక్షేమ ఫలాలు పొందాలని ఎదురుచూస్తున్నారని అన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలుగా పోటీ చేయాలనుకునేవారు పార్టీ శ్రేణులు, ప్రజలతో సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు పర్లపెల్లి రవీందర్, నాయకులు కళ్యాడపు ఆగయ్య, రొడ్డ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇసుక లారీలతో దెబ్బతింటున్న రహదారులు

● వెంకటాపూర్, గోపాల్‌పూర్ వాసుల ఇక్కట్లు
● ఆందోళనలో వాహనదారులు

మంథనిరూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): నిత్యం వందలాది ఇసుక లారీల రాకపోకలతో మండలంలోని గోపాల్‌పూర్, వెంకటాపూర్ ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమైంది. మండలంలోని ఖమ్మంపల్లి ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న గోపాల్‌పూర్ ప్రధాన బీటీ రహదారి 10 కిలోమీటర్ల వరకు ఇసుక లారీల రవాణాతో దెబ్బతినడంతో గోపాల్‌పూర్, చిన్నఓదాల, పెద్దఓదాల, జిల్లల్లపల్లి గ్రామాలకు వెళ్ళే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మానేరు నది ఆనుకొని ఉన్న గోపాల్‌పూర్, జిల్లల్లపల్లిలో ఇసుక క్వారీలు ఏర్పాటు చేయడంతో బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసమై కంకర తేలింది. వాహనాల రాకపోకల సమయంలో దుమ్ములేవడంతో ఈ దారి మీదుగా ప్రయాణించాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నాలుగు గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళాలంటే ముత్తారం మండలంలోని రంగయ్యపల్లి మీదుగా వెళ్తున్నారు. దీంతో వీరికి దూరభారం అవుతోంది. నిత్యం ఇతర పనుల కోసం మంథనికి వచ్చే రైతులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మూడు గ్రామ పంచాయతీలకు ప్రధాన రహదారిగా ఉన్న వెంకటాపూర్ బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారింది. మంథని-కాటారం ప్రధాన రహదారి నుంచి వెంకటపూర్ క్రాస్ రోడ్డు నుంచి వెంకటాపూర్ గ్రామం వరకు 4 కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు దెబ్బతినడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈరహదారి గుండా వెంకటాపూర్, మల్లారం, ఆరెంద గ్రామ పంచాయతీలతోపాటు సర్లపల్లి గ్రామానికి ప్రజలు రాకపోకలు సాగిస్తారు. వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మానేరు నదిలో ఇసుక క్వారీలు నిర్వహించడంతో ఈ రహదారి పూర్తిగా ధ్వంసమైంది. ఈ రహదారి అటవీ ప్రాంతంలో ఉండటంతో రాత్రి పూట రహదారి గుండా ప్రయాణించాలంటే ద్విచక్ర వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. గుంతల్లో పడి పలువురు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. నిత్యం ఈ రహదారి మీదుగా ప్రజలు పాఠశాలలకు, ఇతర అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళాలంటే ఈరహదారి గుండా వెళ్లాసి ఉండగా రోడ్డు దెబ్బతినడంతో ప్రయాణం ఇబ్బందిగా మారింది. అధికారులు వెంటనే స్పందించి వెంకటాపూర్, గోపాల్‌పూర్ గ్రామాలకు నూతన రోడ్డు నిర్మించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



దెబ్బతిన్న వెంకటాపూర్ రహదారి